RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 58 | మార్చి 16 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 58 | March 16 Monday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


## అమెరికాలో వీసా మోసాలు

- 11మంది భారతీయుల అరెస్ట్
- నేరం రుజువైతే జైలుశిక్ష తప్పదు

2

# తెలుగు రాష్ట్రాల్లో వరుణ గండం

### రాబోయే 5 రోజులు అప్రమత్తం



**హైదరాబాద్/అమరావతి జన సంఘర్షణ:** వేసవి తాపం మొదలవుతున్న వేళ తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాబోయే ఐదు రోజుల పాటు (మార్చి 20 వరకు) తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈ అకాల వర్షాల పట్ల ప్రజలు, ముఖ్యంగా రైతన్నలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

**పలు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్'**

తెలంగాణలో నేటి నుంచి మార్చి 17 వరకు వాతావరణం గణనీయంగా మారనుంది. ఉపరితల ద్రోణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా గాలుల తీవ్రత పెరగనుంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాజధాని హైదరాబాద్‌తో పాటు మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉండి, ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చు. గంటకు 30-40 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఏపీలో వర్షాల తీవ్రత తెలంగాణతో పోలిస్తే తక్కువగా ఉన్నప్పటికీ, పిడుగుల ముప్పు ఎక్కువగా ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షం

➢ మిగతా 2వ పేజీలో..

## నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు

**న్యూఢిల్లీ జన సంఘర్షణ**

నాలుగు రాష్ట్రాల, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికలకు ఆదివారం తెరలేవనున్నది. సాయంత్రం 4 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తుంది. వెంటనే ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది.

## సుప్రీం కోర్టుకు అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ జన సంఘర్షణ**

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ మద్యం పాలసీ కేసు నేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ట్రయల్ కోర్టు తనకు ఇచ్చిన డిశ్చార్జ్‌ను సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారిస్తున్న న్యాయమూర్తి జస్టిస్ సవర్ణ కాంత్ శర్మ బెంచ్ నుంచి ఆ కేసును మరో బెంచ్‌కు బదిలీ చేయాలని కోరుతూ ఆయన రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఇచ్చిన ఉత్తర్వులను కూడా కేజ్రీవాల్ సవాల్ చేశారు. ప్రధాన న్యాయమూర్తి సూచనల ఆధారంగా ఆ ఉత్తర్వులు జారీ అయ్యాయని పేర్కొన్నారు.

➢ మిగతా 2వ పేజీలో..

## పోలవరానికి నిధులు విడుదల

**రాజమహేంద్రవరం**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచే లక్ష్యంతో 1,508 కోట్ల నిధులను అడ్వాన్స్‌గా విడుదల చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో పోలవరం కోసం కేటాయించిన మొత్తం నిధుల నుంచి ఈ మొత్తాన్ని ముందస్తుగా మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు కేంద్రం సానుకూలంగా స్పందించింది.

➢ మిగతా 2వ పేజీలో..

## యుద్ధం రోజురోజుకూ తీవ్రం

### క్షిపణులు, డ్రోన్లతో పరస్పర దాడులు



**న్యూఢిల్లీ జన సంఘర్షణ**

గత నెల ఫిబ్రవరి 28 న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందడంతో మొదలైన యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇరాన్ ప్రతీకార దాడులతో మిడిల్ ఈస్ట్ అట్టుడుకుతోంది. ఇరాక్, లెబనాన్‌లతో పాటు ఇజ్రాయెల్‌లోని ప్రాంతాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతోంది. మరోవైపు పశ్చిమ ఇరాన్‌లోని మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ విస్తృతస్థాయి దాడులకు దిగుతోంది. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా రవాణాను అడ్డుకుంటామని ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ సంకేతాలు ఇచ్చారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. బ్రిటన్,

➢ మిగతా 2వ పేజీలో..

## మత సామరస్యానికి పాల్పడాలి

**- ఎల్బీ స్టేడియం ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ జన సంఘర్షణ**

రంజాన్ కేవలం పండుగ కాదని.. ఆత్మ శుద్ధి చేసుకునే సమయమని సీఎం రేవంత్ రెడ్డి (జవీ అన్నారు. ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఆదివారం సాయంత్రం ఎల్బీ స్టేడియం లో ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొని ప్రసంగించారు. సోదరభావం ఉండి మతసామరస్యానికి పాటుపడాలని సూచించారు. తమ ప్రభుత్వం ముస్లింలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. అజరుద్దీన్ కు మంత్రి పదవి, సీనియర్ నేత షబ్బీర్ అలీకి సలహాదారు, 8 మంది మైనారిటీ నేతలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చినట్లు గుర్తు చేశారు. అలాగే క్రికెటర్ సిరాజ్ కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చినట్లు పేర్కొన్నారు. బాక్సర్ నికిత్ జరీన్ కు 2 కోట్ల రూపాయలు ఇచ్చి ప్రోత్సహించామని వివరించారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో మైనారిటీలకు సింహభాగం ఇస్తున్నట్లు తెలిపారు. అందరం కలిసి మెలిసి దేశాన్ని ముందుకు తీసుకుపోవాలని కోరారు. వైఎస్ హయాంలో మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు గుర్తు చేశారు. రిజర్వేషన్ల వల్ల అనేక మంది ఉద్యోగాలు పొందినట్లు వెల్లడించారు. ఈ ప్రభుత్వం మీది, నేను మీ సోదరుడిని. మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలి అని అన్నారు. కొందరు మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కలిసి మెలిసి తెలంగాణను ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
16 సోమవారం, మార్చి 2026

# తెలుగు రాష్ట్రాల్లో వరుణ గండం

**మొదటిపేజీ తరువాయి..** పడే సమయంలో పొలాల్లో ఉండేవారు, ప్రయాణికులు చెట్ల కింద ఆశ్రయం పొందకూడదు. పిడుగులు పడే ప్రమాదం పొంచి ఉన్నందున సురక్షిత కట్టడాల్లో ఉండాలని అధికారులు కోరారు. గాలిలో తేమ పెరగడం వల్ల ఉక్కపోతతో పాటు సాయంత్రం వేళల్లో వాతావరణం చల్లబడనుంది. అకాల వర్షాల వల్ల చేతికి వచ్చిన పంట దెబ్బతినే ప్రమాదం ఉంది. కావున రైతులు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి:
ఇప్పటికే కోసిన ధాన్యం లేదా ఇతర పంటలను తడవకుండా టార్పాలిన్ పరదాలతో కప్పి ఉంచుకోవాలి. కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు లేదా మిల్లులకు తరలించాలి. వర్ష సూచన ఉన్నందున ప్రస్తుతానికి పురుగుమందుల పిచికారీని వాయిదా వేయడం ఉత్తమం. "అకస్మాత్తుగా వీచే గాలులు, పిడుగుల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యవసరమైతే తప్ప వర్షం పడే సమయంలో బయటకు రాకపోవడమే మంచిది."

# నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి..** ఎన్నికల షెడ్యూల్‌తోపాటు నోటిఫికేషన్ వెలువడే తేదీలను కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎలెక్షన్ కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి ప్రకటించనున్నారు. ఈ ఎన్నికలు ఏప్రిల్, మే నెలల్లో జరిగే అవకాశం ఉంది. కాగా, నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మే, జూన్ నెలల్లో వేర్వేరు తేదీల్లో అసెంబ్లీల గడువు ముగియనుంది. ఈ రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ముగిసింది. తుది ఓటర్ల జాబితాను ప్రచురించారు.
పశ్చిమబెంగాల్ 17వ అసెంబ్లీ గడువు మే 7న ముగియనుంది. 294 ఎమ్మెల్యేలు ఉన్న అసెంబ్లీకి మార్చి చివరలో లేదా ఏప్రిల్ మొదటి వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. దీంతో మే 7వ తేదీకి ముందు నూతన అసెంబ్లీ కొలువుదీరనుంది.

# పోలవరానికి నిధులు విడుదల

**మొదటిపేజీ తరువాయి..** పోలవరం పనుల కోసం 1,508 కోట్ల విడుదల ఈ నిధుల వినియోగానికి సంబంధించి స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేశారు. విడుదలైన మొత్తం 1,508 కోట్లలో, 500 కోట్లను ప్రాజెక్టు ప్రధాన నిర్మాణ పనుల కోసం కేటాయించారు. మరో 500 కోట్లను ముంపు బాధితుల పునరావాసం మరియు సహాయక చర్యల కోసం వెచ్చించనున్నారు. మిగిలిన 508 కోట్లను ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర అత్యవసర అవసరాలకు ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి ఈ అడ్వాన్స్ నిధులు అందడంతో ప్రాజెక్టు పనులకు ఆర్థిక అడ్డంకులు తొలగిపోయాయి. ముఖ్యంగా వరదలు రాకముందే కీలక పనులను పూర్తి చేయాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వానికి ఈ నిధుల విడుదల పెద్ద ఊరటనిచ్చింది. బడ్జెట్‌లో కేటాయించిన 5,936 కోట్లలో భాగంగానే ఈ నిధులు విడుదలైనప్పటికీ, పనుల ఆవశ్యకత దృష్ట్యా కేంద్రం ముందుగానే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం.

# సుప్రీం కోర్టుకు అరవింద్ కేజ్రీవాల్

**మొదటిపేజీ తరువాయి..** అయితే, కేసు ఇప్పటికే ఉన్న రోస్టర్ ప్రకారం.. జస్టిస్ శర్మకు కేటాయించారని, మరో బెంచ్‌కు మార్చాల్సిన అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు.
అయితే, ఈ కేసులో ఫిబ్రవరి 27న ట్రయల్ కోర్టు తీర్పు వెలువరించింది. కేసులో ఆధారాలు లేవంటూ డిశ్చార్జి చేసింది. ఈ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనిష్ సిసోడియా, కే కవిత వంటి ప్రముఖులున్నారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తును కూడా ట్రయల్ కోర్టు తీవ్రంగా విమర్శించింది. ఈ కేసు రాజకీయంగా కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి కస్టడీలో ఉంచిన విషయం తెలిసిందే. 156 రోజుల తరువాత సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అదే కేసులో ఆప్ నేత మనీష్ సిసోడియా సుమారు 530 రోజుల పాటు కస్టడీలో ఉన్నారు.
ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారించారు. మార్చి 9న జరిగిన విచారణలో ట్రయల్ కోర్టు చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రాథమికంగా తప్పుగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. మద్యం పాలసీ కేసులో పలువురికి జస్టిస్ శర్మ గతంలో బెయిల్ నిరాకరించారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు వారికి ఉపశమనం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కేసు నిష్పాక్షికంగా విచారణ జరగకపోవచ్చనే అనుమానం వ్యక్తం చేస్తూ కేసును మరో బెంచ్‌కు బదిలీ చేయాలని కోరారు. అదే సమయంలో ట్రయల్ కోర్టు తీర్పుపై జస్టిస్ స్వర్ణ కాంత శర్మ చేసిన వ్యాఖ్యలను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ప్రత్యేక అనుమతి పిటిషన్ (ఎస్ఎల్‌పీ)ను కూడా సుప్రీంకోర్టులో దాఖలు చేశారు.

**మొదటిపేజీ తరువాయి..** చైనా, ఫ్రాన్స్, జపాన్ వంటి మిత్రదేశాలు తమ యుద్ధ నౌకలను పంపి జలసంధిని రక్షించాలని ఆయన కోరారు. రవాణాకు అంతరాయం కలిగితే అమెరికా కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ ఉద్రిక్తతల కారణంగా ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతుండగా, గ్లోబల్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. బహ్రెయిన్‌కు చెందిన దిగ్గజ అల్యూమినియం సంస్థ ఆల్బా తన ఉత్పత్తిలో 19 శాతాన్ని నిలిపివేసింది. ఇరాన్ సంచలన ఆరోపణ: 9/11 తరహా కుట్ర ఈ యుద్ధ వాతావరణంలో ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లారిజానీ సంచలన ఆరోపణలు చేశారు. వివాదాస్పద ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ నెట్‌వర్క్‌కు చెందిన మిగిలిన సభ్యులు అమెరికాలో 9/11 తరహా దాడులకు కుట్ర పన్నుతున్నారని, ఆ దాడులు చేసి ఆ నెపాన్ని ఇరాన్‌పై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఎక్స్ వేదికగా ఆరోపించారు. భారతీయులపై యుద్ధ ప్రభావం: పరీక్షలు రద్దు, విమానాలు కుదింపు
గల్ఫ్ దేశాల్లో నెలకొన్న అస్థిర పరిస్థితుల కారణంగా ప్రవాస భారతీయులపై తీవ్ర ప్రభావం పడుతోంది. బహ్రెయిన్, ఇరాన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈలలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 10 వరకు జరగాల్సిన 12వ తరగతి సీబీఎస్ఈ బోర్డు పరీక్షలను రద్దు చేస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. ఫలితాల వెల్లడిపై విడిగా మార్గదర్శకాలు ఇస్తామని తెలిపింది. చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి చేర్చేందుకు స్పైస్‌జెట్ యూఏఈ నుంచి ప్రత్యేక విమానాలను నడుపుతోంది. ఫుజైరా నుంచి ఢిల్లీ, ముంబైలకు.. దుబాయ్ నుంచి పుణెకు విమానాలు ఆపరేట్ చేస్తోంది. దుబాయ్ సహా దోహా, కువైట్, బహ్రెయిన్, దమ్మామ్ తదితర గల్ఫ్ నగరాలకు మార్చి 28 వరకు విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. ఖతార్ ఎయిర్‌వేస్ మాత్రం పరిమిత సంఖ్యలో విమానాలను పునరుద్ధరించింది.
ఇరాన్‌లో అపార ప్రాణనష్టం.. 200కు పైగా నగరాలపై దాడులు
ఇజ్రాయెల్ బలగాలు ఇరాన్‌పై ముప్పేట దాడి చేస్తున్నాయి. యుద్ధం మొదలైనప్పటి నుంచి రాజధాని టెహ్రాన్, ఇస్ఫహాన్ సహా 200కు పైగా నగరాలపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో కనీసం 202 మంది చిన్నారులు, 223 మంది మహిళలు మరణించారని ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశవ్యాప్తంగా 153 ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులు ధ్వంసమయ్యాయి. అదే సమయంలో, దక్షిణ లెబనాన్‌లోని సిడాన్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడిలో అగ్రశ్రేణి హమాస్ కమాండర్ విసామ్ తహా హతమయ్యాడు. సైనిక స్థావరాల సమాచారాన్ని ఇజ్రాయెల్‌కు చేరవేస్తున్నారన్న ఆరోపణలపై 20 మందిని ఇరాన్ అధికారులు అరెస్టు చేశారు.
ఉక్రెయిన్ ఆందోళన
పశ్చిమాసియా పరిణామాలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా దృష్టి ఇరాన్ యుద్ధం వైపు మళ్లితే, రష్యాపై పోరాడుతున్న తమకు మద్దతు తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరాన్ డ్రోన్ దాడులను సమర్థవంతంగా ఎదుర్కోవడంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. జెలెన్‌స్కీతో ఫోన్‌లో చర్చించేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు దుబాయ్, కువైట్, సౌదీ అరేబియాలలో ఇరాన్ జరిపిన డ్రోన్ దాడులను ఆయా దేశాల రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి.

# అమెరికాలో వీసా మోసాలు

### 11మంది భారతీయుల అరెస్ట్

### నేరం రుజువైతే జైలుశిక్ష తప్పదు

**వాషింగ్టన్, మార్చి14 :** అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఎఫ్‌బీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముఠా ప్రణాళికలో భాగంగా మసాచుసెట్స్ రాష్ట్రంలోని లిక్కర్ షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కన్వీనియెన్స్ స్టోర్లలో నకిలీ దోపిడీలు జరుగుతాయి. ఈ డ్రామాలో ఓ వ్యక్తి ఆయుధంతో షాపులోకి ప్రవేశించి అక్కడి గుమాస్తాను బెదిరించి నగదుతో ఉడాయించగా.. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా పోలీసులకు తెలుస్తుంది. ఆ తర్వాత దొంగ దొరక్కుండా జాగ్రత్తపడతాడు. స్టోర్‌లో దోపిడీ నిర్వహించేందుకు యజమాని, అలాగే బాధితుడిగా నటించినందుకు గుమాస్తాకు డబ్బులు చెల్లిస్తారు. ఈ డ్రామా అంతా పూర్తయ్యాక తామే ఈ దోపిడీ చేశామని పోలీసులకు సమాచారమిచ్చి.. ఆ సాక్ష్యాలతో 'యు' నాన్ ఇమిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకుంటుంటారు. అయితే.. మొత్తం వ్యవహారాన్ని రాంభాయ్ పటేల్ అనే వ్యక్తి నడిపిస్తున్నారని తెలుస్తోంది. ఇలా వీసాలు పొందేందుకు బాధితులుగా నటించేవారు అతడికి భారీగా డబ్బులిస్తారని సమాచారం. అతడే ఈ ప్లాన్‌ను అమలు చేస్తుంటాడు. కాగా.. రాంభాయ్ పటేల్, అతడి డ్రైవర్‌ను అధికారులు ఇప్పటికే పట్టుకున్నారు. ప్రస్తుతం అరెస్టయిన వారిలో జితేంద్ర కుమార్ పటేల్, మహేశ్ కుమార్ పటేల్, సంజయ్ కుమార్ పటేల్, అమితాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మితుల్ పటేల్, రమేష్‌భాయ్ పటేల్, రోనక్ కుమార్ పటేల్, సోనాల్ పటేల్, మింకేశ్ పటేల్ ఉన్నారు. వీరిని బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలుస్తోంది. వీసా మోసానికి పాల్పడినట్టుగా నేరం రుజువైతే.. మూడేళ్ల జైలు శిక్ష, 2.50 లక్షల డాలర్లు భారత కరెన్సీలో సుమారు రూ.2.10 కోట్లు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది.

# ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

### అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు

### గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు

**న్యూఢిల్లీ, మార్చి13 :** అమెరికా, ఇజ్రాయిల్ కలసి చేస్తున్న యుద్ధంతో ఇప్పుడు ప్రపంచం యావత్తూ అతలాకుతలం అవుతోంది. ప్రధానంగా ఇంధన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఈ యుద్ధం నుంచి వెన్నక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక గింజుకుంటున్నాయి. ఈ యుద్ధంతో ఇజ్రాయిల్ పెద్దగా నష్టపోకున్నా, అమెరికా మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. అలాగే ఇరాన్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యం నెరవేరలేదు. అంతేగాకుండా ప్రజల మద్దతుతో ఇరాన్ మరింత బలంగా దాడులను తిప్పికొట్టడానికి సిద్దం అవుతోంది. ఇది ఓ రకంగా అమెరికాకు పెద్ద నష్టం కానుంది. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేసి కాళ్లూచేతులు కాల్చుకుంటోంది. ఇప్పుడు అమెరికాదీ అదే పరిస్థితి. ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ
ప్రస్తుత హెచ్చరికలు అమెరికాకు గుణపాఠం కావాలి. అమెరికా, ఇజ్రాయెల్... ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయి ప్రాదేశిక రాజకీయ సంక్షోభంగా మారింది. ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకూ, సముద్ర రవాణా మార్గాలకూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధ వద్ద ఇరాన్ పట్టుతో ప్రపంచ దేశాలకు గమ్యం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అమెరికా అర్థం చేసుకునే స్థితిలో లేదు. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్‌లు హతమార్చడం ద్వారా ప్రత్యర్థి దేశపు బలాన్ని అంచనా వేయలేక పోయారు. అధినేతను తొలగిస్తే ఆ దేశాన్ని లొంగదీసుకోవాలన్న ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. తమ అధినాయకుడి మరణం లేదా బలిదానం షియా వర్గాన్ని మరింత భీకర ప్రతిఘటనకు పురిగొల్పుతుంది. తమ అధినేత మరణం ప్రజల్లో ప్రతీకారేచ్ఛను పెంచుతుంది. దేశాన్ని బలహీనపరచే బదులు ప్రభుత్వానికి ప్రజల మద్దతును మరింత విస్తృతం చేస్తుంది. సైనిక దాడుల్లో సాధారణ పౌరులు మరణించడం ద్వారా అమెరికా తలనొప్పులు తెచ్చుకుంది. పలుప్రాంతాల్లో ప్రజాగ్రహాన్ని పెంచుతోంది. బాధితుల వివరాలు సామాజిక మాధ్యమాల్లో, పత్రికలూ టీవీ ఛానళ్లలో వేగంగా ప్రసారమవుతూ అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్నీ, దౌత్య సంబంధాలనూ ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు, తనపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడికి సహకరించిన ఇతర గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, బహ్రెయిన్, కువైట్ తదితరాలపైనా... ముఖ్యంగా అక్కడి అమెరికా సైనిక స్థావరాలపైనా డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఇరాన్ నేరుగా అమెరికా భూభాగంపై దాడి చేయలేక పోవచ్చు కానీ, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక వసతులను కకావికలం చేయగలదు. అందుకనే గల్ఫ్ దేశాలు ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇలా జరుగుతందని అమెరికా ఊహించకపోవడం కూడా యుద్ధ వైఫల్యంగానే భావించాలి. ఓ రకంగా ఇరాన్ తెలివిగా అమెరికాను దెబ్బతీస్తోంది. అనేక గల్ఫ్ దేశాలు తమ విధానాలకు అనుగుణంగా అగ్రరాజ్య స్థావరాలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఈ స్థావరాలు పశ్చిమాసియా అంతటా నిఘా కార్యకలాపాలు, నౌకాదళ మోహరింపులు, యుద్ధ విమానాల ప్రయాణాలకు వీలుకల్పిస్తున్నాయి. ప్రస్తుత యుద్ధంలో ఈ స్థావరాలపై ఇరాన్ గురిపెట్టడం ద్వారా అమెరికాను దెబ్బ కొట్టడంలో కృతకృత్యమయ్యిందనే చెప్పాలి. అందుకే ఇరాన్‌పై దాడి ద్వారా అమెరికా సాధించింది సున్నాయే కాక, ఈ యుద్దంలో విజేత ఇరాన్ అనే చెప్పాలి. ఈ క్రమంలో తటస్థంగా ఉండాలని భావించిన దేశాలు కూడా ఇప్పుడు యుద్ధంలో ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. ఇంధన సరఫరా గొలుసులకు కేంద్రమైన పశ్చిమాసియా మొదటి నుంచీ అగ్రరాజ్యాల పోటీకి వేదికగా ఉంది. రష్యా, చైనాలకు ఇరాన్‌తో వ్యూహాత్మక సంబంధాలున్నాయి. అవి నేరుగా జోక్యం చేసుకోకున్నా- దౌత్య, ఆర్థిక మద్దతుతో ప్రభావితం చేస్తున్నాయి. హర్మూజ్ జలసంధి ఇరాన్ అదుపులో ఉండటం ఆ దేశానికి వ్యూహాత్మక బలంగా చూడాలి. అదే తమ ట్రంప్ కార్డు అని ఇరాన్ నూతన అధినేత కూడా వ్యాఖ్యానించారు. ఇకపోతే గల్ఫ్ పరిణామాలు భారతదేశంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్నాయి. ఇండియా ముడి చమురు కోసం పశ్చిమాసియాపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు అంతరాయం కలగడంతో అది భారతదేశ ఇంధన భద్రతను, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది. అయితే ఇవన్నీ ఇప్పట్లో కలొఇక్కి వస్తాయని అనుకోవడానికి లేదు. ప్రత్యమ్నాయాలు చూసుకోవాల్సిందే.

# తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి

### ఇంట్లో శవం...పరీక్ష హాలులో విద్యార్థి

### మెదక్ జిల్లాలో కంటతడిపెట్టించిన ఘటన

**మెదక్, మార్చి14 :** మెదక్ జిల్లాలో హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామశివారులో అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు మృతిచెందారు. నాగరాజుకు శనివారం అంత్యక్రియలు జరగాల్సి ఉంది. అయితే ఈ దు:ఖాన్ని దిగమింగుకొని ఆయన కొడుకు ధనుశ్ పదోతరగతి పరీక్షకు హాజరయ్యాడు. ఈ విషాదకర సంఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. తండ్రి మరణించిన పుట్టెడు దు:ఖంలో కూడా, తన భవిష్యత్తు కోసం కన్నీళ్లతో పరీక్షా కేంద్రానికి వచ్చిన ఆ విద్యార్థి.. తన సహచర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానికులు తెలిపారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు (45) అర్ధరాత్రి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఉసిరికపల్లి గ్రామ శివారులో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో నాగరాజు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇంటి వద్ద తండ్రి అంత్యక్రియలకు ఏర్పాట్లు జరుగుతుండగా, తండ్రి కలలను నిజం చేయాలనే పట్టుదలతో ధనుశ్ పరీక్ష రాయాలని నిర్ణయించుకున్నారు. తండ్రిని కోల్పోయిన బాధను గుండెల్లో దాచుకుని, కళ్లలో నీళ్లు సుడులు తిరుగుతుండగా ధనుశ్ పదోతరగతి పరీక్షకు ఈరోజు హాజరయ్యారు. తండ్రి మరణించినా ధైర్యం కోల్పోకుండా పరీక్షకు హాజరైన ధనుశ్‌ను చూసి గ్రామస్థులు చలించిపోయారు. 'ఎంత కష్టమొచ్చినా చదువును వదల్లేదు' అంటూ ధనుశ్‌ను ఓదార్చారు. అధికారులు, ఉపాధ్యాయులు కూడా ధనుశ్‌కు ధైర్యం చెప్పారు. ఒక సామాన్య కుటుంబానికి చెందిన నాగరాజు.. తన కొడుకును గొప్పగా చదివించాలని కలలు కనేవారని స్థానికులు తెలిపారు.

# తిలక్ నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులపై దాడి...

❑ **పోలీసుల ఏకపక్ష వైఖరిపై మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ తీవ్ర ఆగ్రహం**




భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు, ప్రతినిధి.మార్చి 15: (జన సంఘర్షణ)

తిలక్ నగర్ గ్రామపంచాయతీలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ శ్రేణులపై జరిగిన దాడి హేయమైన చర్య అని ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ తీవ్రంగా ఖండించారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన తిలక్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ధనసరి స్రవంతి భర్త ధనసరి రాజు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేయడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ప్రశ్నించినందుకు గాను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సారంగపాణిపై విచక్షణారహితంగా దాడి జరిగినట్లు ఆమె తెలిపారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వార్డ్ మెంబర్ రాజేశ్వరి భర్త స్టాలిన్ బాపూరావు, ముస్తఫాలపై కూడా దాడి జరిగిందని పేర్కొన్నారు. దాడిలో గాయపడిన బీఆర్ఎస్ శ్రేణులను పరామర్శించిన అనంతరం హరిప్రియ నాయక్ మాట్లాడుతూ, గాయాలతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వారిపైనే కేసులు నమోదు చేయడం పోలీసుల ఏకపక్ష వైఖరికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితో పోలీసులు గాయపడిన వారిపైనే కేసులు నమోదు చేయడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో చట్టం అందరికీ ఒకటే అయినప్పటికీ ఇల్లందు నియోజకవర్గంలో మాత్రం పోలీస్ వ్యవస్థ పూర్తిగా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు. ఇల్లందు నియోజకవర్గంలోని ప్రతి పోలీస్ స్టేషన్ కూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారిపోయాయని విమర్శించారు.

గాయాలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడం, తప్పుడు కేసులు బనాయించడం అన్యాయమని ఆమె పేర్కొన్నారు. చట్టాన్ని పోలీసులు తమ ఇష్టానుసారంగా ఉపయోగించుకుంటున్నారని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకుల దిష్టిబొమ్మలు దహనం చేసినప్పుడు మాత్రమే కేసులు నమోదు చేసే పోలీసులు, అధికార పార్టీ వ్యక్తులు దాడులు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. అధికారమనేది శాశ్వతం కాదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఘాజీ, తిలక్ నగర్ అధ్యక్షులు విజయ్ కుమార్, విజయలక్ష్మి నగర్ అధ్యక్షులు సదరం చిన్నారి, యువజన నాయకులు గుడిబండ్ల శ్యం, సదరం మహేష్, ఇర్షాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ప్రత్యేక పూజలు

❑ **రోడ్డు నిర్మాణానికి రూ.1.50 కోట్లు ప్రకటింపు**



భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి:( జన సంఘర్షణ )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని శ్రీనివాసగిరి వద్ద కొలువైన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగిన స్వామివారి కళ్యాణ మహోత్సవానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ఈ ఆలయానికి భక్తులు వెళ్లేందుకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణానికి బీఆర్ఎస్ ఎంపీల ప్రత్యేక నిధుల నుంచి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.తనతో పాటు బీఆర్ఎస్ ఎంపీలు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, దీవకొండ దామోదర్ రావుల ప్రత్యేక నిధుల నుంచి ఒక్కొక్కరు రూ.50 లక్షల చొప్పున మొత్తం రూ.1 కోటి 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అవసరమైతే మరో రూ.50 లక్షలు కూడా విడుదల చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఎంపీ రవిచంద్రతో పాటు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు రాఘవ, బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్, కాపు సీతామహాలక్ష్మిలకు సాదర స్వాగతం పలికారు. అర్చకులు వారికి పూలమాలలు వేసి శాలువాలు, కండువాలతో సత్కరించారు. వేద పండితులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్, రంగనాథ్, శాంతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో గుడుంబా దందా జోరు..

❑ **నిద్రలో ఎక్సైంజ్ శాఖ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు ప్రతినిధి:( జన సంఘర్షణ)

గ్రామీణ ప్రాంతాల్లో గుడుంబా తయారీ, విక్రయాలు రోజురోజుకు పెరుగుతూ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయి. పల్లెల్లో కొందరు వ్యక్తులు బహిరంగంగానే గుడుంబా తయారు చేసి అమ్మకాలు సాగిస్తున్నప్పటికీ, దీనిపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం స్థానిక ప్రజల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. ప్రభుత్వం గుడుంబా తయారీ మరియు విక్రయాలను పూర్తిగా నిషేధించినప్పటికీ, కొన్ని గ్రామాల్లో రహస్యంగా కాకుండా బహిరంగంగానే ఈ వ్యాపారం కొనసాగుతుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దీనివల్ల యువత మరియు కూలీలు ఎక్కువగా దీనికి బానిసలై ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు గట్టి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. గుడుంబా కారణంగా గ్రామాల్లో గొడవలు, కుటుంబ కలహాలు, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు చేసి, అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో ఇది మరింత పెద్ద సమస్యగా మారే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వాటర్ ట్యాంక్ ప్రారంభం



ఎడపల్లి: మార్చ్, 15( జన సంఘర్షణ)

ఎడపల్లి మండలం జానకంపేట గ్రామం లో 2000-01 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు జానకీబాయి యూత్ గా జట్టుకట్టి గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం గ్రామ శివారు లో గల మహాలక్ష్మి ఆలయం వద్ద 40వేల తో నిర్మించిన నీటి ట్యాంక్ ను స్థానిక సర్పంచ్ సుంచన కోట రాధాకిషన్ గౌడ్, ఉపసర్పంచ్ నీలం కృష్ణ, పాలకవర్గం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు చిక్కెల లక్ష్మణ్, మిద్దె చిన్నయ్య, ఉప్పు సురేష్, సత్యనారాయణ, రాజగౌడ్, సుదర్శన్, గంగాప్రసాద్ యాదవ్ తో పాటు జానకిబాయి యూత్ సభ్యులు, వార్డు మెంబర్లు, ఆకారం సాయిలు, మురళి, క్రాంతి, యూత్ సభ్యులు కరుణాకర్, మహేశ్, మాజీద్, పోశెట్టి, రాజలింగం,సురేష్, భాస్కర్, పవన్, మురళి, ఆవేస్ పాల్గొన్నారు.

# అన్నారం గ్రామంలో అగ్ని ప్రమాదం



బీర్కూరు, మార్చ్ 15(జనసంఘర్షణ)

మండల కేంద్రంలోని అన్నారం గ్రామంలో మచ్కురి కిష్టయ్య ఇల్లు రాత్రి 8 గంటలకు షెడ్యూల్ వల్ల దగ్ధమయింది. రెండు లక్షల నగదు వెండి అగ్నికి కాలిపోయాయి. ఇంట్లో బట్టలు సామాన్లు పప్పులు బియ్యం అన్ని దగ్ధమయ్యాయి. వెంటనే అగ్నిమాపక కేంద్రాన్ని ఫోన్ చేయగా అగ్నిమాపక బృందం వెంటనే స్పందించి తొందరగా వచ్చి కాలిపోతున్న గుడిసెను నీళ్లతో ఆర్పి వేశారు.

## మోస్రా గ్రామ శివారులో హిట్ అండ్ రన్ ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



మార్చ్ 15(జన సంఘర్షణ)

వర్ని మండలంలోని మోస్రా గ్రామ శివారులో శుక్రవారం అర్ధరాత్రి విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ గుర్తుతెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో సుమారు 40 సంవత్సరాల వయస్సు గల ఆ వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై మోస్రా గ్రామానికి చెందిన భూపాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వర్ని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన వాహనం, డ్రైవర్‌ను గుర్తించే దిశగా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. మృతుడు ఎవరో ఇప్పటివరకు గుర్తించలేకపోయామని తెలిపారు. కింద తెలిపిన వ్యక్తి వివరాలు ఎవరైనా గుర్తిస్తే వెంటనే వర్ని పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరారు.

# శనగ పంట ఎండిపోతుంది మహాప్రభు...

❑ **మల్లాయగూడెం గ్రామపంచాయతీలో దిబ్బగూడెం గ్రామంలో ఒక రైతు ఆవేదన..**



భద్రాద్రి కొత్తగూడెం : మార్చి 15 జన సంఘర్షణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో గల మల్లయ్య గూడెం గ్రామపంచాయతీ దెబ్బ గూడెం.. ఒక రైతు ఆవేదన. టి రమణ.. అనే ఒక రైతు శనగ వేయగ.. . ట్రాన్స్ఫారం ఆలిపోయింది ఇప్పటికి 15 రోజులు అవుతుంది. శనగ పోలం ఎండి పోతోంది ఆవేదన వ్యక్తపరుస్తున్నాడు. నేను ఇప్పటికి అధికారులు స్పందించడం లేదు. ట్రాన్స్ఫర్మర్ అడిగితే వాళ్ళు ఇవ్వాలా రేపు అంటూ కాలం గడుపుతూ ఉన్నారు. రైతు శనగ పొలం ఎండిపోయిన కొద్ది కుమిలిపోతూ ఏడుస్తూ తన తన బాధను జన సంఘర్షణ రిపోర్టర్కు వివరించారు. విలేకరుల ముందు పెట్టాడు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. శనగ పంట ఎండకుండా చూడాలని ఏఈకి వినతిపత్రం అందజేశారు.

## మాజీ జడ్పీ చైర్మన్ గొనెల విజయలక్ష్మీ దశదిన కర్మ నివాళి

❑ **ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళి అర్పించారు.**



భద్రాద్రి కొత్తగూడెం, ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ )

టేకులపల్లి మండలం ప్రేగళ్ళపాడు గ్రామ పంచాయతీకి చెందిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గొనెల విజయలక్ష్మీ ఇటీవల పరమపదించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించిన వారి దశదిన కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తో కలిసి విజయలక్ష్మీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. గతంలో కలిసి చేసిన ప్రజాసేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే స్మరించుకుంటూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ , ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు , స్థానిక సర్పంచ్ కోరం చంటి, టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణాలకు 60 లక్షల నిధులు మంజూరు..



రాజంపేట :మార్చ్ 15 (జన సంఘర్షణ)

ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలంలోని పలు గ్రామాలలో సీసి రోడ్ల నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మండలానికి కేటాయించారు. ఆర్గొండ 15 లక్షలు, బసన్నపల్లి 10 లక్షలు, గుడి తండా 5 లక్షలు, గుండారం 5 లక్షలు, నడిమి తండా 5 లక్షలు, షేర్ శంకర్ తండా 5 లక్షలు, ఎల్లాపూర్ తాండ 5 లక్షలు ఎల్లారెడ్డిపల్లి 10 లక్షలు మొత్తం 60 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి.మండలంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని దీంతో మండల పరిధిలోని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిని మరింత వేగవంతం చేసుకునేలా అవకాశం కల్పిస్తూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సౌకర్యాల పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ కి నియోజకవర్గ ప్రజలు, గ్రామ సర్పంచులు , నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# బయ్యారం మండల ప్రభుత్వ పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం . ఇల్లెందు. మార్చ్ 15. (జన సంఘర్షణ )
బయ్యారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతను పెంపొందించడంతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. పాఠశాలల్లో సీసీ కెమెరాలు అమర్చడం ద్వారా విద్యార్థుల భద్రతకు భరోసా కలిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థుల క్రమశిక్షణను పర్యవేక్షించడానికి కూడా ఈ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్లు, ల్యాబ్ పరికరాలు వంటి ఆస్తులను దొంగతనాల నుంచి కాపాడుకోవడానికి కూడా సీసీ కెమెరాలు ఉపయుక్తమవుతాయని అభిప్రాయపడ్డారు. నిరంతర పర్యవేక్షణతో విద్యా నాణ్యత కూడా మెరుగుపడే అవకాశముందని పేర్కొన్నారు. ఇక గతంలో పాఠశాలల్లో హాజరు పర్యవేక్షణ కోసం అమలు చేసిన ఫేస్ స్కాన్ విధానం ప్రస్తుతం పూర్తిగా ఫలితాలను ఇవ్వడం లేదని కొందరు ఆరోపిస్తున్నారు. కొంతమంది ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలకు వచ్చి ఫేస్ స్కాన్ చేసి బయటకు వెళ్లి, సాయంత్రం మళ్లీ వచ్చి




ఫేస్ స్కాన్ చేసి వెళ్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితిని నివారించాలంటే ఫేస్ స్కాన్ విధానంతో పాటు ప్రతి పాఠశాలలో 360 డిగ్రీల పర్యవేక్షణ కలిగిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గ్రామ పంచాయతీ నిధులతో ఆయా గ్రామాల సర్పంచులు పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఈ విషయంపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జానప్రియ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తధాన శిభిరం..

❑ **ముఖ్య అతిథిగా పాల్గొన్న గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ. పావని వినయ్ కుమార్**

హైదరాబాద్ సిటిబ్యూరో /మార్చ్ 15 (జనసంఘర్షణ )
గాంధీనగర్ డివిజన్ లోని జనప్రియ అబోడ్స్ అపార్ట్మెంట్స్ వారి జానప్రియ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో ఆదివారం అపార్ట్మెంట్స్ ఆవరణలో రక్తధాన శిభీరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ. పావని వినయ్ కుమార్ పాల్గొని శిభీరాన్ని ప్రారంభించారు.ప్రమాధాలకు గురైన వారికి అత్యవసర వైద్యం అందించే క్రమంలో రక్తం అంధక అనేక సందర్భాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయియినా వార్తలు తరచు వింటుంటాము. ఆపదల నివారణకు రక్తం అందించడం ప్రణాలను కాపాడెందుకు దోహదపడుతుందని అన్నారు. రక్త దానం...ప్రాణ దానం తో సమానమైనదని, ఈ శిబిరాన్ని ఏర్పారు చేసిన జానప్రియ అబోడ్స్ వాకర్స్ క్లబ్ వారికి అభినందనలు తెలియచేసారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ 301 గవర్నర్ గంగాధర్ రెడ్డి, అధ్యక్షులు నాగదర్, నిరంజన్, హరి ప్రసాద్, మురళి కృష్ణ, నాగభూషణం, లింగ ప్రకాష్, శ్రవణ్ కుమార్, మనోహర్ రెడ్డి, జనప్రియ అబోడ్స్ అసోసియేషన్ అధ్యకులు స్వామి దాస్, మల్లేష్, ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన్నించు

మార్చి 15 జనసంఘర్షణ
అక్బర్ నగర్ గ్రామంలో దళిత సంఘం లీడర్లు అంటూ ప్రలోభాలు పలికే వారు ఉన్నారు కానీ నీ పట్ల పట్టించుకునే వారు కరువయ్యారు.అనేక నెలల నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం స్కూల్ దగ్గర అస్తవ్యస్తంగా పడి ఉన్న దృశ్యం. రోడ్డు వెడల్పు పనులు ఇతర గ్రామాల్లో షరతులు లేనప్పుడు అక్బర్ నగర్ గ్రామంలో ఆంక్షలు వచ్చాయా ఎందుకు విగ్రహం తొలగించి అస్తవ్యస్తంగా ఉంచారు దీనిపై నజర్ ఉండదా ఇంకెన్నాళ్లు ఇలా అస్తవ్యస్తంగా ఉండాలి. ఒకవేళ రోడ్డు వెడల్పు పనులు అభివృద్ధి పనులు భాగంగా విగ్రహం తీసివేస్తే దాన్ని ఉంచడంలో ఎందుకు కాలయాపన చేస్తున్నారు అని పబ్లిక్ టాక్. కూర్చోబెట్టడానికి దిమ్మ కట్టినప్పటికీ ఎందుకు కాలయాపన చేస్తున్నారు ఇంకెన్నాళ్లు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం అస్తవ్యస్తంగా ఉంటుంది ఎన్నాళ్ళు ఇలా అవమానపరిచే విధంగా ఉంచుతారు అని పబ్లిక్ టాక్ తాము దళిత సంఘ లీడర్లమంటూ బడాయి చెప్పేవారు ఊర్లో ఎంతమంది ఉన్నప్పటికీ ఎందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై నిర్లక్ష్యం చేస్తున్నారని పబ్లిక్ టాక్




**రుద్రూరు అక్బర్ నగర్**

నిజామాబాద్ జిల్లా రుద్రూరు మండలం అక్బర్ నగర్ గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, భారత రాజ్యాంగం రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పట్ల ఇంత నిర్లక్ష్యమా ప్రపంచంలోనే ఎంతోమంది మేధావులు మంచి గుర్తింపు ఇచ్చి విగ్రహాలు కట్టడమే కాకుండా ముఖ్యంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం అసెంబ్లీ అంటే సెక్రటేరియట్ ఎదుట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచినప్పటికీ కిందిస్థాయిలో అనగా అక్బర్ నగర్ గ్రామంలోని లీడర్లకు అక్కడున్న కొంతమందికి కనిపించలేదా అని ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై ఇంత నిర్లక్ష్యం ఎందుకు ఇంకెన్నాళ్లు చేస్తారని ప్రజలు విమర్శలు చేస్తున్నట్టు చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా విగ్రహం ఏర్పాటు చేయాలని విగ్రహం కోసం దిమ్మ కట్టినప్పటికీ ఎందుకు దాన్ని అమర్చలేకపోతున్నారని వెంటనే దానిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. సంఘ లీడర్లు కొంతమంది నిర్లక్ష్యం చేసినప్పుడు సంబంధిత శాఖ అధికారులకు కనిపించడం లేదా దీనిపై దృష్టి పెట్టలేకపోతున్నారా ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రజలు ప్రశ్నలు వర్షం కురిపిస్తున్నారు

# కాయిన్స్ సిస్టంతో పేకాట

❑ **50 లక్షలకు పైగా పేకాట నిర్వహణ**



వర్ని . మార్చు 15 ( జన సంఘర్షణ )
నిజామాబాద్ జిల్లా వర్ని మండలం శ్రీనగర్ గ్రామ సరిహద్దు ప్రాంతం తో పాటు ఇతర గ్రామ చుట్టుపక్క గ్రామ సరిహద్దు ప్రాంతంలో కైన్ సిస్టంతో సుమారు 50 లక్షలకు పైగా పేకాట కొనసాగిస్తున్నారని కొంతమంది నిర్మహకులు అనగా స్థానికంగా ఉన్న కొంత మంది నిజాంబాద్ నుంచి ఉన్న కొంత మంది ఈ పేకాటను కైండ్ సిస్టం రూపంలో కొనసాగిస్తున్నారని సుమారు రోజుకు 50 లక్షల పైన ఈ ఆట కొనసాగుతుందని అనేక రోజు నుంచి పేకాట స్థావరాలు జోరుగా సాగుతుందని ప్రజలు విమర్శలు చేస్తున్నారు .ఈ విషయమై వర్ని ఎస్ఐకి ఫోన్ చేసి వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి రాలేదని కచ్చితంగా దానిపై నిఘా పెడతామని సమాధానం ఇచ్చారు.

## అనారోగ్యంతో చనిపోయిన మంగలి దేవేందర్ కుమారుడు అనిరుద్

❑ **వారి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**


కామారెడ్డి . మార్చ్-15 (జన సంఘర్షణ)



కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన మంగలి దేవేందర్ కుమారుడు అయినటువంటి అనిరుద్ వయసు 13 సంవత్సరాలు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన అనిరుద్ చిత్రపటానికి నివాల్పులు అర్పించినా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినా టీపీసీసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు,ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,పంపరి లక్ష్మణ్, జమీల్,కామారెడ్డి మాజీ కౌన్సిలర్లు, జూలూరి సుధాకర్, సాయిబాబా, రాజశేఖర్, సునీల్ గౌడ్, నర్సుల మహేష్ ,ఉన్నారు

# మళ్లీ వెలిగిన కట్టెల పొయ్యి..

మార్చ్ 15 (జన సంఘర్షణ)



వెనకటి కాలం మళ్లీ వచ్చిందేమో
మన ఊరి గడపల్లో కనిపిస్తోంది;
గ్యాస్ మంటలు తగ్గిపోతే
కట్టెల పొయ్యి మళ్లీ వెలుగుతోంది.
ఒకప్పుడు పాతదని వదిలేసినది,
ఈరోజు అవసరంగా మారింది;
ప్రకృతి దారి చూపుతుంటే
మనిషి మళ్లీ మూలాలకు చేరింది.
కట్టెల మంటల్లో ఉడికిన అన్నం,
మట్టి పాత్రల్లో వచ్చిన రుచి
గ్యాస్ మీద దొరకని ఆ సువాసన
మళ్లీ మన ఇళ్లలో చేరింది.
ఇది కేవలం పొయ్యి కాదు,
పాత జ్ఞాపకాల కొత్త రూపం;
భారత భూమి సంస్కృతిలో
మళ్లీ వెలిగిన సంప్రదాయం.
కాలం మారినా నిజం మారదు,
సహజ జీవనం విలువ తగ్గదు;
గ్యాస్ నుంచి కట్టెల పొయ్యికి
ఇదే భారతదేశం కొత్త అధ్యాయం.

## ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా....నగేష్ పటేల్ గంధపు

కోటగిరి/ పోతంగల్ / మార్చి 15 . ( జన సంఘర్షణ )



ఏఐసీసీ ఆలిండియా కిసాన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నగేష్ పటేల్ గంధపు ను నియమించడం పట్ల ప్రజలు హర్షం చేశారు. గత 20 సంవత్సరాలు నుంచి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి అందించిన యువ నాయకుడు గంధపు నగేష్ పటేల్ కు ఈ పదవి ఇవ్వడంతో మండల యువకులు, ఉమ్మడి జిల్లా ప్రజలు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ నన్ను తెలంగాణ రాష్ట్రానికి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్గా నియమించిన సుక్పాల్ సింగ్ ఖైరా , అఖిలేష్ శుక్ల, జై వర్మ , అబ్దుల్ సామి ఆథర్ కి , నా కష్టాన్ని గుర్తించి ఏఐసీసీకి సంబందించిన అల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నన్ను నమ్మి పదవి ఇచ్చినందుకు పార్టీ రాష్ట్ర పెద్దలకు, పార్టీ హై కమాండ్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పలు శుభ కార్యక్రమాలలో పాల్గోని ఆశీర్వదించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాటిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం

15.. మార్చి... జన సంఘర్షణ
అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మరప్పగూడెం గ్రామం లో కోర్సా విజయలక్ష్మి- శ్రీను వివాహము కి హజరు అయ్యి నుతన వధువరులను ఆశీర్వదించిన



అనంతరం పోలవరం జిల్లా యటపాక మండలం పాండురంగాపురం గ్రామం లో కంగాల రాజేష్ -కనకదుర్గ దంపతుల కుమార్తే చి" శ్రీనిధి" పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంకి హాజరు అయి చిరంజీవిని అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుతో కలిసి ఆశీర్వదించిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం. ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కుంజా.రమాదేవి-బాబు, అన్నపురెడ్డిపల్లి మాజీ ఎం.పీ.పీ సున్నం లలిత- ప్రసాద్,మాజీ సర్పంచ్ బైటా రాజేష్ ,
కోర్సా వెంకటేష్, వాడే కృష్ణమూర్తి, కీసరి.మల్లికార్జునరావు, సోయం కోటేశ్వరావు, వెంకన్నబాబు, ఎలికే.శ్రీను,రంగు శ్రీనివాసరావు, గాధేగోని వెంకటేష్ గౌడ్ అశ్వరావుపేట నియోజకవర్గ యువ రాజకీయ నాయకులు వాడే విజయ వీరస్వామి పాల్గొన్నారు.

## తానుర్‌లో గ్రామపంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు

తానుర్, మార్చ్15 (జన సంఘర్షణ)

తానుర్ గ్రామపంచాయతీ కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తానుర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కార్మికులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగంధ మాధవ్ రావు పటేల్, ఎంపీఓ అమీర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి షఫీ, ఉప సర్పంచ్ షేక్ ఫారూఖ్, వార్డు సభ్యులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన వారంలో డ్రంకన్ డ్రైవ్ కేసులు 230 నమోదు

◆ **జరిమానా 21,60,000/- విధించిన సంబంధిత కోర్టులు : పోలీస్ కమిషనర్ వెల్లడి.**



నిజామాబాద్ (సిటీ) ,మార్చ్ 15 ( జన సంఘర్షణ )

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , డివిజన్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగముగా తేది:9-3-2026 నుండి తేది: 14-3-2026 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 230 కేసుల నమోదు చేయడం జరిగింది. విరినందర్నీ సంబంధిత కోర్టులో 230 మందిని కోర్టు లో హాజరు పరచగా వీరికి రూ: 21,60,000/- జరిమానా విధించడం జరిగింది. ఇందులో 14 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య. తెలియజేయడం జరిగింది.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్




15.. మార్చి జన సంఘర్షణ

మార్చి 16వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహి ంచనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్య లకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదు లను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ టీం మెరుపు దాడి


నిజామా బాద్ టౌన్ / మార్చి 15 / ( జన సంఘర్షణ )



నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఆదేశాల మేరకు సిసిఎస్. ఏసీపీ మస్తాన్ వలీ ఆధ్వర్యంలో సిసిఎస్. సిబ్బంది నేడు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ నగర్ నందు పేకాట స్థావరం పై రైడ్ చేసి 8గురు పేకాట రాయుళ్ళు మరియు 8సెల్ ఫోన్, నగదు22690/- స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ కి అప్పగించనైనది.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతి రావు

ఖమ్మం సింగరేణి ప్రతినిధి. ( జన సంఘర్షణ)



కారేపల్లి గ్రామంలో జరిగిన పలు శుభకార్యాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇమ్మడి తిరుపతి రావు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ నాయకుడు బోళ్ళ రామస్వామి కుమారుడు హేమంత్ - మానసల వివాహ వేడుకలో హాజరైన ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.అనంతరం కారేపల్లి అంబేద్కర్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సూపర్ ఫుడ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకుడు సుమన్కు అభినందనలు తెలియజేసి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోగర శ్రీను, మద్దేబోయిన మల్లేష్, ఆవుల సాగర్, పచిపాల యుగంధర్, తురక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫాదర్ కొలంబో 100వ జయంతి వేడుకలు

◆ **గ్రామీణ ఆరోగ్య కేంద్రం ప్రారంభం**

ధర్మసాగర్,మార్చి15(జన సంఘర్షణ)

ప్రముఖ సేవామూర్తి ఫాదర్ కొలంబో గారి 100వ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫాదర్ కొలంబో గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ మెత్రాసనా పాలనాధికారి ఫాదర్ విజయ్ పాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫాదర్ విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఫాదర్ కొలంబో గారు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ముఖ్యంగా పేద ప్రజలకు విద్యా, వైద్య సేవలు అందించడంలో విశేష కృషి చేశారని అన్నారు. ఆయన సేవా భావం సమాజానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ ఆరోగ్య కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ఫాదర్ కొలంబో గారు మానవతా దృక్పథంతో సమాజ సేవలో ముందుండి పనిచేశారని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య కేంద్రం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కొలంబో మెడికల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ఫాదర్ తరుణ్ రెడ్డి, మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్ ఫాదర్ చిన్నపరెడ్డి,




విచారణ గురువులు ఫాదర్ సుధాకర్, వంగలపల్లి సర్పంచ్ భూక్యా మేనక, కరుణాపురం సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్, పెద్దపెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు, ధర్మాపురం సర్పంచ్ బొమ్మినేని రమాదేవి,నష్కల్ సర్పంచ్ రాజు యాదవ్,ఉప సర్పంచులు, గ్రామ పెద్దల, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రణాళికలలో పారిశుధ్య సిబ్బందికి సన్మానం హెల్త్ క్యాంప్

లింగంపేట్:మార్చ్ 15 (జనసంఘర్షణ)



లింగంపేట్ మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం 99 రోజుల ప్రణాళికలలో బాగంగా పారిశుధ్య సిబ్బందికి సన్మానం చేసి హెల్త్ క్యాంప్ లు నిర్వహించినట్లు ఎంపీ ఓ మలహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్మికుల సన్మాన కార్యక్రమం ఆయన పాల్గొని మాట్లాడారు పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసమే ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో కార్మికుల సేవలు మరులేనివని, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ మండలాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి సముచిత గౌరవం ఇవ్వాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కౌడ రవీందర్ , ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్, పోల్కంపేట్ సర్పంచ్ దివిటి రమేష్ మండల వైద్యాధికారిని డాక్టర్ హిమబిందు వైద్య సిబ్బంది, వార్డు సభ్యులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా మమతా క్లినిక్ ప్రారంభం

భైంసా, మార్చ్ 15 (జన సంఘర్షణ)



భైంసా పట్టణంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కాశీనాథ్ వారి నూతన మమతా క్లినిక్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భైంసా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఇలాంటి ఆధునిక వైద్యసదుపాయాలు ఎంతో అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు దగ్గరలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ.. మమతా క్లినిక్ ద్వారా సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో ప్రజలకు మెరుగైన చికిత్స అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా మున్సిపల్ చైర్మన్ తుమోళ్ళ దత్తు, వార్డు కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, ప్రముఖులు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు నిర్వహించిన లాకావత్ గిరిబాబు

ఖమ్మం జిల్లా/మార్చి 16(జన సంఘర్షణ)

వైరా పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ ఇండోర్ స్టేడియం ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు గారి జన్మదిన వేడుకలను వైరా మండలం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిసి ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబుఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు కేకు ను కట్ చేసి భారాస ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు కేకు తినిపించి ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావుజన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామా నాగేశ్వరరావు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా అకాంక్షిస్తున్నామని తెలిపారుతెలంగాణా రాష్ట్ర సాధనలో వారి పాత్ర చాల కిలకమైనదని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకంలో పనిచేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన వారికీ మరొక్కసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు అప్పం సురేష్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కట్ట కృష్ణార్జున్ రావు,




కామినేని శ్రీనివాసరావు, మద్దెల రవి, వైరా మున్సిపాలిటీ 11 వార్డు కౌన్సిలర్ దొంతబోయిన వెంకటేశ్వర్లు, మహిళా మండల అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, మాదినేని ప్రసాద్, మరకంటి శివ, తిరుపతి శ్రీను మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వచ్చేసింది..వచ్చేసింది. 4 రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది!

15.. మార్చి.. జన సంఘర్షణ

కేంద్ర ఎన్నికల సంఘం 2026 మార్చి 15న తమిళనాడు, వెస్ట్ బెంగాల్, కేరళం, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది.
ఎన్నికల పోలింగ్ తేదీలు : అస్సాం: ఏప్రిల్ 9 (ఒకే విడత), కేరళ: ఏప్రిల్ 9 (ఒకే విడత)
పుదుచ్చేరి :, ఏప్రిల్ 9 (ఒకే విడత)
తమిళనాడు: ఏప్రిల్ 23 (ఒకే విడత)
పశ్చిమ బెంగాల్: ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 (రెండు విడతలు)
ఓట్ల లెక్కింపు:
అన్ని రాష్ట్రాలకు కలిపి మే 4, 2026న ఫలితాలు వెలువడతాయి.
ముఖ్య విశేషాలు మొత్తం ఓటర్లు: ఈ ఎన్నికల్లో దాదాపు 17.4 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.
నియోజకవర్గాలు: మొత్తం 5 ప్రాంతాల్లో కలిపి 824 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతాయి.
పోలింగ్ కేంద్రాలు: సుమారు 2.19 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.
సిబ్బంది: ఎన్నికల నిర్వహణ కోసం దాదాపు 25 లక్షల మంది సిబ్బందిని వినియోగిస్తున్నారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
సోమవారం
16 మార్చి 2026

# కోడిచెర్ల మంజీరా వాగు నుంచి ప్రతిరోజు రాత్రి జోరుగా ఇసుక అక్రమ రవాణా

- ఆదివారం ప్రస్తుతం జోరుగా ఇసుక అక్రమ రవాణా
- శనివారం సెకండ్ సాటర్డే అయినా రాత్రిపూట భారీగా ఇసుక కల్లూరు ద్వారా ఇతర ప్రాంతాలకు జోరుగా ఇసుక తరలింపు.
- ప్రతిరోజు భారీగా ఇసుక తరలిస్తున్న పట్టించుకునే నాధులు కరువయ్యారు





మార్చి 15 జనసంఘర్షణ పోతంగల్ కోడి చర్ల

నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలం కోడిచెర్ల గ్రామం ఈరోజు ఆదివారం అయినా సెలవు దినం అయినప్పటికీ ప్రస్తుతం గ్రామంలో మంజీరా వాగు నుంచి భారీగా ఇసుక త్రవ్వకాలు చేస్తూ రవాణా చేస్తూ విక్రయాలు చేసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు ప్రతిరోజు రాత్రి భారీగా ఇసుక తరలిస్తున్నారని అదేవిధంగా ఉదయం 3 గంటల నుంచి ఇసుక తరలింపు భారీగా తరలిపోతుందని దీనిపై నజర్పెట్టే అధికారులు లేకపోయారని ప్రజలు మండిపడుతున్నారు, నిన్న అనగా సెకండ్ సాటర్డే భారీగా రాత్రిపూట ఇసుక కల్లూరు గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుక జోరుగా తరలిస్తున్నారు, కల్లూరు గ్రామం నుంచి ఇతర గ్రామాల ద్వారా వర్ని కోటయ్య క్యాప్ గ్రామాలతో పాటు పలు పట్టణాలు ప్రతి మండల కేంద్రాలకు పలు గ్రామాలకు ఇసుక అవసరం ఉన్నవారికి బ్లాక్లో అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు దీనిపై ఇంత దర్జాగా ప్రతిరోజు ఇసుక తరలి ంపు జరుగు తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని వారి తీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆదివారం కోడిచెర్ల గ్రామంలో జోరుగా ఇసుక ఆక్రమణ జరుగుతుందని దీనిపై ఈ సోషల్ మీడియాలో వైరల్ అయినాక లేక ఇతర పత్రికలో వైరల్ అయినాక కనీసం అధికారులు చలింపు వచ్చి ఆపివేస్తారా లేక సపోర్ట్ చేస్తారా చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# అంతా మా ఇష్టం అంటున్న అధికారులు సూళ్లూరుపేటలో అధికారాన్ని దుర్వినియోగం

- కలెక్టర్ ఒక్కసారి సూళ్లూరుపేట వైపు చూడండి అంటున్న ప్రజలు
- సాయి నగర్ భూమి విషయంలో అధికారులు వివరణ ఇవ్వకుంటే ధర్నాకు దిగుతామంటున్న ప్రజలు
- అధికారులు మౌనం వీడకుంటే అధికారులపై కోర్టుకు వెళ్తామంటున్న సాయి నగర్ వాసులు

సూళ్లూరుపేట మార్చ్ 15 (జనసంఘర్షణ )

సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని భూధందాల రోజు రోజుకి పెరిగిపోతున్న అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదు ప్రజలు అధికారులకు విన్నవించుకున్న అధికారులు మాత్రం ప్రజల గోడును పట్టించుకోవట్లేదు కంచేసేయని మేస్తే మా గోడు ఎవరికి వినిపించుకోవాలని ప్రజలు వాపోతున్నారు. సూళ్లూరుపేట పరిధిలోని సాయి నగర్ మన్నారు పోలూరు ఒక ప్రాంతం ఏమిటి అన్ని ప్రాంతాల్లో అధికారుల కనుసన్నల్లో భూదందాలు సాగుతూనే ఉన్నాయి . సాయి నగర్ లో 20-1 సర్వే నంబర్లు 32 అంకణాలు ప్రభుత్వ భూమి దాని మార్కెటు విలువ దాదాపు కోటి రూపాయలు అధికారులు ప్రైవేటు వ్యక్తులకు యాజమాన్య హక్కు పత్రాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసిన విషయం ప్రజలు తెలుసుకుని ఇది ప్రభుత్వ భూమి అంగనవాడి స్కూల్ కోసం కేటాయించిన భూమి 2017 నుంచి ఇప్పటివరకు అంగన్వాడి స్కూలు కోసం అధికారులకు ఎన్నో అర్జీలు ఇచ్చామని ఆ భూమిలో ఇది ప్రభుత్వ భూమి అని బోర్డులు కూడా నాటి ఉన్నాయని ఎప్పటినుంచో ఇది ప్రభుత్వ భూమిని ముద్ర పడి ఉన్న భూమిని ఎలా ప్రైవేటు వ్యక్తులకు యాజమాన్య హక్కులు ఎలా ఇస్తారు అని కమిషనర్ కి తాసిల్దార్ కి రిజిస్టర్ అధికారులకు ఇది ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తులకు యాజమాన్య హక్కుల ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయడం మీకేం అధికారం ఉందని ప్రజలు అడిగిన ఇంతవరకు ఎలాంటి వివరణ అధికారులు ఇవ్వకుండా మౌనంగా ఉండడం ఎంతవరకు సబాబు అని ప్రజలకు అర్థం కావట్లేదు. ఇలా ప్రభుత్వం భూమిని యాజమాన్య హక్కులు ఎలా ఇస్తారు అని ఒకపక్క ప్రజలు మరోవైపు మీడియా ఇది ప్రభుత్వ భూమి అంగనవాడి స్కూల్ కోసం కేటాయించిన భూమి అని కోడై కూర్చున్న మీడియా పుంకాను పుంకాలుగా కథలు రాస్తున్న అధికారులు మాత్రం అన్ని పత్రాలు ఉన్నాయి . నేను రిజిస్ట్రేషన్ చేశాను అంటున్న రిజిస్టర్ తాసిల్దారు ఇచ్చారు. కనుక నేను యాజమాన్య హక్కులు ఇచ్చానని కమిషనర్ ఇలా ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ అంతా మా ఇష్టం అంటూ అధికార దుర్వినియోగం చేసి మౌనంగా ఉండడం ఇది ఎంతవరకు న్యాయం అంటూ కలెక్టర్ గారు మా సూళ్లూరుపేట వైపు ఒక్కసారి చూడండి అంటూ ప్రజలు వాపోతున్నారు ఇలా అధికారులు మౌనం వేడకుంటే త్వరలో ధర్నాకు దిగుతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు. సాయి నగర్ భూముల విషయంలో ఇన్ని వివాదాలు తున్న ప్రభుత్వం కూడా మౌనంగా ఉండడం గమనార్హం.




# టి.డి.పి. అంటే తెలుగు డ్రగ్స్ పార్టీ

- కాకాణి గోవర్ధన్ రెడ్డి




నెల్లూరు జిల్లా- (జనసంఘర్షణ )

పుట్టా మహేష్ యాదవ్‌ని కఠినంగా శిక్షించాలి. సామాన్యులకి విధించే శిక్షలు ఆయనకూ అమలు చేయాలి. ఆయనతో ఎంపీ పదవికి రాజీనామా చేయించాలి. తెలుగుదేశం పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలి.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్: నెల్లూరులో మీడియాతో మాట్లాడిన వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి. డ్రగ్స్ సేవిస్తూ తెలంగాణ పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన తెలుగుదేశం పార్టీ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌తో లోక్‌సభ సభ్యత్వానికి తక్షణమే రాజీనామా చేయించాలని వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మహేష్ యాదవ్ మీద ఏ చర్య తీసుకోకుండా ఉంటే, యువత డ్రగ్స్ తీసుకోవాలని స్వయంగా సీఎం చంద్రబాబు సందేశం ఇచ్చినట్లే అని ఆయన స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలా చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్న మహేష్ యాదవ్‌ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించకూడదని, సామాన్యులకు విధించే శిక్షలకన్నా కఠినమైన శిక్షలను ఆయనకు అమలు చేయాలని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి తేల్చి చెప్పారు. ప్రెస్‌మీట్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ పార్టీని అరేంజ్ చేసిందే మహేష్ యాదవ్ అని, టీడీపీ అంటే తెలుగుదేశం పార్టీ అనడం కన్నా, చంద్రబాబు, లోకేష్ నేతృత్వంలో అచ్చం తెలుగు డ్రగ్స్ పార్టీ అనేలా మారిపోయింది. టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ డ్రగ్స్ పార్టీలో పాల్గొనడమే కాకుండా డ్రగ్స్ టెస్టులో ఆయనకి పాజిటివ్ గా నిర్ధారణ అయ్యిందని తెలంగాణ ఈగల్ టీం ఎస్పీ స్వయంగా ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌కి చెందిన మాజీ ఎమ్మెల్యే నితీశ్‌శర్మతో కలిసి టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఈ డ్రగ్స్ పార్టీని అరేంజ్ చేసినట్టు పోలీసులే చెబుతున్నారు. అంతే కాకుండా పార్టీ జరుగుతున్న ఫామ్ హౌస్ మీద ఈగల్ టీమ్ పోలీసులు రైడ్‌కి వెళ్లినప్పుడు, ఎంపీ వారిపైకి కాల్పులకు ప్రయత్నించడాన్నది మరో పెద్ద అభియోగం. పవిత్రమైన పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న వ్యక్తి డ్రగ్స్ సేవిస్తూ దొరకడం మన తెలుగు ప్రజల దౌర్భాగ్యం అనుకోవాలా? ఇలాంటి వ్యక్తికి ఎంపీగా కొనసాగే హక్కు లేదు. తక్షణమే ఆయనతో ఎంపీ పదవికి రాజీనామా చేయించడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నుంచి కూడా సస్పెండ్ చేయాలి. డ్రగ్స్ కేసుల పట్ల పోలీసులు కఠినంగా ఉండాలి: టీడీపీలో సీనియర్ నాయకుడైన పుట్టా సుధాకర్ యాదవ్ కొడుకే ఈ పుట్టా మహేష్ యాదవ్. అంతే కాకుండా ఆయన గతంలో టీటీడీ చైర్మన్‌గా కూడా పని చేశాడు. చంద్రబాబు వద్ద మంచి పలుకుబడి, పరపతితో తప్పించే ప్రయత్నాలు మొదలయ్యాయి అనేది మా వద్ద ఉన్న సమాచారం. అదే జరిగితే యువతకి తప్పుడు సందేశం ఇచ్చినట్టవుతుంది. పోలీసులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి. ఆయన చేసిన తప్పుకి కఠినంగా శిక్షించాలి. పక్క రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ పరువు తీసిన ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ని ఉపేక్షించాల్సిన పని లేదు. డ్రగ్స్, గంజాయి, మద్యం మత్తులో మహిళలపై జరుగుతున్న నేరాలు ఎక్కువైపోతున్నాయని సర్వేలు చెబుతున్నాయి. అందుకే ఈ కేసుల్లో దొరికిన వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో డ్రగ్స్‌ని పూర్తిగా నిషేధిస్తామని చెప్పిన చంద్రబాబు రెండేళ్లవుతున్నా అరికట్టకపోగా తన పార్టీ ఎంపీలే నేరుగా డ్రగ్స్ సేవించే దుస్థితికి తీసుకొచ్చారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపించారు.

# సింగరేణి మండల సర్పంచుల సంఘ కార్యదర్శిగా నానునగర్ తండా సర్పంచ్ మాలోత్ విజయకుమారి (లాలు నాయక్) ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం సింగరేణి ప్రతినిధి:( జన సంఘర్షణ)



సింగరేణి మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీల సర్పంచులతో కూడిన మండల సర్పంచుల సంఘానికి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మరియు కార్యదర్శి పదవులకు ఈరోజు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నానునగర్ తండా సర్పంచ్ శ్రీమతి మాలోత్ విజయకుమారి (లాలు నాయక్) గారిని సర్పంచుల సంఘ కార్యదర్శిగా సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా మండలంలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు ఆమెకు అభినందనలు తెలియజేశారు. సర్పంచుల సంఘ బాధ్యతలు తనపై పెట్టినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, మండలంలోని అన్ని గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని మాలోత్ విజయకుమారి తెలిపారు. గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. సర్పంచుల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేస్తానని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం..

మార్చ్ 15 (జనసంఘర్షణ)



కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, గౌరవనీయ నాయకులతో కలిసి పాల్గొనడం నాకు ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ముఖ్య అతిథిగా హాజరుకాగా, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, హర్కర వేణుగోపాల్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, నెరేళ్ల శారద, కమలాక్షి రాజన్న, అలాగే మొగిలి సునీతా రావు పాల్గొన్నారు. ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ మరింత బలపడుతుందని నమ్ముతున్నాను. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు. ఎర్రబెల్లి స్వర్ణకి హృదయపూర్వక అభినందనలు.

# తానుర్‌లో గ్రామపంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు

తానుర్, మార్చ్15 (జన సంఘర్షణ)




తానుర్ గ్రామపంచాయతీ కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తానుర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కార్మికులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగంధ మాధవ్ రావు పటేల్, ఎంపీఓ అమీర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి షఫీ, ఉప సర్పంచ్ షేక్ ఫారూఖ్, వార్డు సభ్యులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

పూతలపట్టు మార్చి 15 (జన సంఘర్షణ)

చిత్తూరు-తిరుపతి రహదారి పూతలపట్టు మండలం ముత్తిరేవుల ఆర్ వివస్ నగర్ వద్ద సోమవారం మధ్యాహ్నం రెండు స్కూటర్లో ఢీకొన్న ప్రమాదంలో హేమంత్ కి తలకుతీవ్ర గాయాలయింది. అతనితో పాటు ఉన్న విద్యార్థికి తీవ్రగాయాలయింది . వివరాలు మేరకు గంగాధర్ నెల్లూరు మండలం వేల్కూరు దళితవాడకు చెందిన హేమంత్ జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంఘటన అందరికి తెలిసిందే. అతన్ని మెరుగైన చికిత్స నిమిత్తం చిత్తూరు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. పూతలపట్టు సీఐ గోపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బీర్ల ఫౌండేషన్ సహకారంతో రంజాన్ తోఫా పంపిణీ..





**యాదాద్రి భువనగిరి జిల్లా:**

**జన సంఘర్షణ మార్చి 15/ఆలేరు:**
ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో ఆదివారం రోజున రంజాన్ సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకరంతో ముస్లిం మైనార్టీ కుటుంబాలకు రంజాన్ (తోఫా) నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, సాయిగూడెం గ్రామ సర్పంచ్ గ్యార కవిత సంపత్,ఉప సర్పంచ్ జ్ఞానేందర్,వార్డు సభ్యులు బొడ్డు మల్లేష్,గజ్జల శేఖర్,ఉదరి రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందేపాక ఎల్లయ్య,గంగాధరి సత్తయ్య,బొడ్డు సత్తయ్య, చింతకాయల ఆంజనేయులు, నల్లమాసా కృష్ణ,భీమగాని ప్రభు, గంగాధరి ఉపేందర్,గడిపే యాదగిరి,గంగాధరి పంమేష్, భీమగాని సాయిరాం,ముందేపాక వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ముస్లిం సోదరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, మార్చి 15 జన సంఘర్షణ**
తుర్కపల్లి మండలం గంధ మల్ల, కొండాపురం, వాసాలమర్రి, పల్లెపహాడ్, రుస్తాపూర్, మంచి రోనిమామిళ్ళ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను, యాట పొట్టేలను అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ఆలేరు నియోజకవర్గంలో మొదటి విడత 3500 ఇండ్లను మంజూరు చేసినట్లు 90% పూర్తయినయని తెలిపారు. అందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఉండకూడదని ప్రత్యేక దృష్టితో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ



చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు బొత్త రాములు, శివరాత్రి లావణ్య జహంగీర్, దొమ్మాట అనురాధ బాబు, పాంగల పవనీత బాలకృష్ణ ,భూక్య రాజారాం నాయక్, నాయకులు ఎలగల రాజయ్య, ధనావత్ భాస్కర్ నాయక్, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, జింకల ఎల్లేష్ యాదవ్ , శ్రీరామ్ మూర్తి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# దౌల్తాబాద్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.

**- పంచాయతీ సిబ్బందికి సన్మానం, హెల్త్ చెకప్ నిర్వహణ.**





**దౌల్తాబాద్ మార్చి 15 జన సంఘర్షణ**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రం దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి శాలలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, వార్డ్ సభ్యులు ఆల్వాల వంశీ, తూర్పు శ్రీకాంత్, ముక్కెర రేణుక నర్సింలు, పాపగోని ప్రవీణ్ గౌడ్, కేంసారం నాగరాజు, తలారి నవనీత ఏసు, జిర్కపల్లి ఇంద్ర నర్సింలు, జాలిగామ సులోచనశివకుమార్, కర్రోళ్ల రజితమల్లేశం, జీర్కపల్లి నాగమణినర్సింలు ,విస్లావత్ లక్ష్మీచందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనువాస్ ,కరోబార్ మహేష్తో పాటు పంచాయతీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా అవగాహన కార్యక్రమం

**గోదావరిఖని,మార్చి 15 జన సంఘర్షణ -**
ఆర్జి 1 ఏరియా స్థానిక ఇల్లందు క్లబ్ నందు అన్ని భూగర్భగనులు,ఉపరితల గనులు మరియు వివిధ విభాగాలకు సంబంధించిన సూపర్వైజర్లకు సున్నా హానిని సాధించడం కోసం భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఏరియా జి.ఏశ్. డి.లలిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.ఎం రెస్క్యూ కే. శ్రీనివాస్ రెడ్డి,ఏరియా సిఎంఓ. ఏ.ఐ ప్రెసిడెంట్ బి.మల్లేశం,ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్ హాజరైనారు.ఈ సందర్భం గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రమాదాల నివా రణలో వ్యవస్థల అమలు మరియు గని/ఓపెన్కాస్ట్ హాల్ రోడ్లలో,బ్లాస్టింగ్ ఆపరేషన్లలో ప్రమాదాల నియంత్రణ చర్యలు, డంపర్లు,గ్రేడర్లు,వోల్వోలు మరియు ఇతర భారీ యంత్రాల కదలికలు,విద్యుత్ మంటలు రాకుండా నివారణ చర్యలు, భూగర్భ గనులలో పైకప్పు ఒ సైడ్ ఫాల్స్ కాకుండా నియంత్రణ చర్యలు,గని/ఓపెన్కాస్ట్ లలో వ్యక్తులు మరియు వస్తువులు పడిపోకుండా తీసుకోవాల్సిన చర్యలు,గని నిర్వహణకు తీసుకోవలసిన చర్యలు మొదలైన వాటికి సంబంధించిన సూచనలు చేయడం జరిగినది.ఈ కార్యక్రమములో ఎస్ ఓటూ జి.ఏంకే.చంద్రశేఖర్,ఏరియా ఇంజనీర్ రామ్మో హన్, ఏజెంట్లు,మేనేజర్లు,డిప్యూటీ మేనేజర్లు,ఎన్విరాన్మెంట్ ఆఫీసర్స్,గని సూపర్వైజర్లు మైనింగ్ ఎలక్ట్రికల్ మెకానికల్ మరియు సివిల్,గ్రూప్ ఇంజనీర్లు,పిట్ ఇంజనీర్లు,గని భద్రతా మరియు విద్యుత్ భద్రతా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



**తుర్కపల్లి, మార్చి 15 జన సంఘర్షణ**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్నచిన్న వ్యాధులకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు తుర్కపల్లిలో ఆధునిక వైద్య సదుపాయాలతో హాస్పిటల్ ఏర్పాటు కావడం ఆనందదాయకమని అన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం వై చ రంగాన్ని బలోపేతం చేయడానికి పలు చర్యలు చేపడుతుందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏజేఆర్

## ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి



**వలిగొండ మార్చ్ 15 జన సంఘర్షణ**
మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ బందారపు లక్ష్మమ్మ, వీరస్వామి కుమారుడు బందారపు శ్రీకాంత్ వివాహం ఆదివారం దోనూర్ ప్రతాప్ రెడ్డి గార్డెన్ లో జరగగా వారిని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత



**వలిగొండ మార్చ్ 15 జన సంఘర్షణ**
వలిగొండ మండల పరిధిలో ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన జింక జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించగా సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆమె పార్థివ దేహం పై పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం వారికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అంద జేశారు.ఈకార్యక్రమంలో , ప్రొదుద్దటూరు గ్రామ ప్రముఖులు, పాల్గొన్నారు.

# ప్రజా ఐక్యత గీతం

పర్వత శిఖరములపై పలికిన కవితా నాదమది
పృథ్వీ గర్భమంతట పరిమళించి విరజిల్లె;
భాషల గోడలన్నియు భగ్నమగునని బోధించి
భావాల సేతువై మానవ హృదయములను కలిపె.

కులమత భేదముల కలుషిత చీకటిలో
కరుణా కాంతిరేఖలై కవిత వెలుగె; విభేద వలయముల విరిచి సమత్వ మార్గమున
సామరస్య సుగంధమై సమాజమున పరచె.
పేదవాని నిశ్వాసము, ధనవాని గర్వగీతము
ఒకే రాగమై కలిసిన క్షణమున
సమానత్వ సత్యమై సమాజ గర్భమందు
స్నేహ స్వరమై సర్వలోకమున మార్మోగె.

సరిహద్దురేఖలతోభూమిని చీల్చిన చేతులకన్నా
స్నేహసూత్రమే శాశ్వతమని కాలమే చెప్తుంది;
మనసుల నదులన్నియు ఒకే సముద్రమై చేరగా
మానవత్వమే జగతికి మహాసంగీతమవుతుంది.

కావున కవిత కేవలం పదాల అలంకారముకాదు–
ప్రజల హృదయాలను కలిపే పవిత్ర జ్యోతి అది;
ప్రపంచ కవితా స్వరమై మార్మోగిన వేళ
ప్రజల ఐక్యత రాగమే భూమికి శాశ్వత గీతమవుతుంది.

**రచన: మంజుల పత్తిపాటి**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి 9347042218**



# శామీర్పేట్ చెరువు డ్రైవ్ క్లీనింగ్ చేసిన తూముకుంటా జీహెచ్ యం సి సిబ్బంది







**ప్రజా అక్షరం, తూముకుంటా (ఆదివారం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా తూముకుంటా ప్రాంతంలోని శామీర్పేట్ చెరువు పరిసరాల్లో ఆదివారం జీహెచ్ యం సి సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. చెరువు చుట్టుపక్కల రోడ్లపై పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, మట్టిని యంత్రాల సహాయంతో తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చెరువులు, కాలువలు మరియు ప్రజా ప్రదేశాలను శుభ్రంగా ఉంచేందుకు నగరవ్యాప్తంగా జిహెచ్ యం సి ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నగరంలోని రోడ్లు, చెరువులు, పార్కులు, కాలువల వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రత చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ప్రజలు చెత్తను చెరువు పరిసరాల్లో వేయకుండా సహకరించాలని, పర్యావరణాన్ని కాపాడేందుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని జిహెచ్ ఏం సి సిబ్బంది సూచించారు.

# రాష్ట్రంలో మిగిలిన 3797 మంది వీఆర్ఏ వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి - ఇందిరా పార్క్ వద్ద ధర్నా

**ప్రజా అక్షరం, హైదరాబాద్:**



రాష్ట్రంలో మిగిలి ఉన్న 3797 మంది వీఆర్ఏ వారసులకు వెంటనే ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద బీసీ సంగం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి మిగిలిన వీఆర్ఏ వారసులకు కూడా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో పలువురు వీఆర్ఏ సంఘాల నాయకులు మాట్లాడుతూ, సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వీఆర్ఏ కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలిపారు. మిగిలిన 3797 మంది వీఆర్ఏ




వారసులను వెంటనే రెవెన్యూ శాఖలో లేదా ఇతర ప్రభుత్వ విభాగాల్లో నియమించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంగం జాతీయ అధ్యక్షులు ఆర్. కిష్టయ్య, బీసీ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వీఆర్ఏలు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# హైదరాబాద్లో ఘనంగా మాలజంగాల మహాసభ

**మాలజంగం డిమాండ్లు తీర్చాలని బైరి వెంకటేశం డిమాండ్**

**కులధ్రువీకరణ పత్రాలు తహసీల్దార్ ద్వారా ఇవ్వాలని డిమాండ్**

**ప్రజా అక్షరం మార్చ్ 15**

హైదరాబాద్లోని ఖైరతాబాద్ విశ్వ శ్వరయ్య భవన్ లో మాలజంగాల మహా సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన 57 ఎంబిస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం మాట్లాడుతూ, సమితి కృషి ఫలితంగా ఎస్సీ ఉపకులాలందరికీ త్వరలో తహసీల్దార్ ద్వారానే కులధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తామని ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. 57 ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మాలజంగం పూజరు లను శైవక్షేత్రాల్లో పూజారులుగా నియమించి గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్లో మాలజంగం కుల భవనం నిర్మాణం, నామినేటెడ్ పదవుల్లో మాలజంగాలకు అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర మాలజంగం మహేశ్వర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్శ శ్యామ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలూకా రాజేందర్, ముఖ్య సలహాదారులు రాజాం ఉమాపతి, పురం శివశంకర్, కన్వీనర్ మదారి ఉమాపతి, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్పుల సత్యమహేష్, ఈసరి సత్యానందం, కొండ మచెందర్, ఎల్పుల నాగరాజు, బొబ్బిలి రమేష్, గౌడి అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్లో ఫీజు పోరు దీక్ష

**ప్రజా అక్షరం మార్చ్ 15**



హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘం ఆధ్వర్యంలో "ఫీజు పోరు దీక్ష" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంగం నాయకుడు గాజుల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ దీక్షలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మధుసూదనచారి, దాసరి ఉష తదితర రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిల కారణంగా విద్యార్థులు చదువులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం త్వరగా స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శామీర్పేట్లో రంజాన్ తోఫా దుస్తుల కిట్ల పంపిణీ



**ప్రజా అక్షరం, మార్చ్ 15 శామీర్పేట్:**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శామీర్పేట్ ప్రాంతంలో రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని ప్రభుత్వం తరపున ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న "రంజాన్ తోఫా" దుస్తుల కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దిన్, జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మహమ్మద్ షఫీఉద్దీన్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు యాష్కి శంకర్ గౌడ్, విలాసాగరం అశోక్, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ డప్పు సాయి బాబా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకల అంజనేయులు, సోగడి బాల్రాజు, నాయకులు వంగా నర్సింహా రెడ్డి, సాయి పేట్ శ్రీనివాస్ యాదవ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మాజీ వార్డు సభ్యులు ఇర్ఫాన్, అఫ్జల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫా దుస్తుల కిట్లను పంపిణీ చేసి వారికి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.




Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co